TGTEL/26/A0372

# మన మహతి న్యూస్


## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 48 ఆదివారం, మార్చి 15, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

## మూసీలో మంచినీరు పారేలా చేస్తామంటే విపక్షాలు

# అడ్డుకోవడమేంటి

- హయత్‌నగర్‌లో రోడ్డు విస్తరణ పనులకు మంత్రి కోమటిరెడ్డి శంకుస్థాపన
- విజయవాడ హైవే కోకపేట్‌కు మించి అభివృద్ధి చెందుతుందన్న మంత్రి
- మూసి పునరుజ్జీవనం చేయాలని వెల్లడి



**హైదరాబాద్ :** హయత్ నగర్, ఇబ్రహీం పట్నం, ఎల్బీనగర్ వాసులకు హైదరాబాద్ - విజయవాడ రహదారి విస్తరణతో కోకాపేట లాంటి డిమాండ్ రాబోతుందని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ సిటీగా ఫ్యూచర్ సిటీనీ నిర్మిస్తున్నామని, ఇక్కడ నుండే చెన్నై, బెంగళూరు, ముంబై పూణెను కలుపుతూ హై స్పీడ్ బుల్లెట్ ట్రైన్, హైవే కారిడార్లు రాబోతున్నాయని అన్నారు. హయత్ నగర్ సాయిబాబా టెంపుల్ (తొర్రూర్ ఇ రోడ్) నుంచి జీ స్కూల్ వరకు సుమారు రూ.10 కోట్ల అంచనా వ్యయంతో 2లేన్ నుంచి 4లేన్ రహదారిగా అభివృద్ధి చేస్తున్న పనులకు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇవాళ శంకుస్థాపన చేశారు. సోమవారం నుంచి పనులు మొదలు అవుతాయన్నారు.డబుల్ డెక్కర్ నిర్మాణం రాబోతుంది : అనంతరం మీడియాతో మాట్లాడారు. తాను ప్రతి రోజు హైదరాబాద్ - విజయవాడ 10లేన్ల జాతీయ రహదారి విస్తరణపై సంప్రదింపులు జరపడంతో పాటు, సమీక్షలు జరుపుతున్నామని కేంద్రం నుంచి అన్ని రకాల అనుమతులు రావడం కోసం కాస్త ఆలస్యం అయిందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాంతంలో విద్యా, ఇతర పనుల నిమిత్తం ఎక్కువ గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి స్థిరపడ్డ వారు ఎక్కువ ఉంటారన్నారు. గతంలో హైదరాబాద్ ఎల్బీనగర్ నుంచి మల్కాపూర్ రోడ్డు కోసం కృషి చేశానన్నారు. ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ రేడియో స్టేషన్ వరకు డబుల్ డెక్కర్ నిర్మాణం రాబోతుందని మంత్రి తెలిపారు.నాగపూర్?లో 8 కిలోమీటర్ల తర్వాత అతిపెద్ద డబుల్ డెక్కర్ నిర్మాణం మన ప్రాంతంలో 6 కిలోమీటర్ల వరకు నిర్మిస్తున్నాం అన్నారు. సుమారు రూ.940 కోట్లతో నిర్మిస్తున్న ఈ డబుల్ డెక్కర్ కారిడార్?లో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.200 కోట్లు చెల్లించేందుకు ఇప్పటికే ఆదేశాలు జారీ అయ్యాయన్నారు. త్వరలో దీనికి సంబంధించిన సమావేశాలు ఉంటాయన్నారు. ఈ డబుల్ డెక్కర్ కారిడార్?లో పైన మెట్రో రైలు, నేషనల్ హైవే, కింద స్థానికులు వాహనాలు క్రాస్ చేసేందుకు యాక్సిడెంట్స్?కు ఆస్కారం లేకుండా వెహికిల్ అండర్ పాస్?లు ఏర్పాటు చేస్తున్నామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. వచ్చే నెలలో టెండర్లు పూర్తి చేసి రహదారి విస్తరణ పనులు చేపట్టేలా ప్రణాళిక రూపొందించామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుమతి తీసుకొని రైల్వే స్టేషన్ కలుపుతూ వేసే మరో రోడ్డు రూ.8 కోట్ల పనులకు త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు.

## గ్రామీణ మహిళలు ఉద్యోగార్థులు కాదు

# ఉద్యోగ సృష్టికర్తలు కావాలి



**హైదరాబాద్ :** బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు నా జీవితం ప్రజాస్వామ్యం ఇచ్చిన అవకాశాల ఫలితమని మంత్రి సీతక్క అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ మార్పు సాధ్యమైందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న మహిళా నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన 'షీ స్పార్క్ 2026 కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) శనివారం పాల్గొని ప్రసంగించారు. ఓ జాతీయ మీడియా సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీ ఐఐటీలో జరిగిన కార్యక్రమంలో తన జీవితం, మంత్రిగా తీసుకున్న కీలక నిర్ణయాలపై నిర్వాహకులు అడిగిన పలు ప్రశ్నలకు తన అభిప్రాయాలను వ్యక్తపరిచారు.ఆదివాసీ కుటుంబం నుంచి ప్రజాసేవలోకి.ఈ సందర్భంగా సమాజంలో మార్పు తీసుకురావడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. వివిధ రంగాల్లో ముందుకు సాగుతున్న మహిళా నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన నిర్వాహకులను ఆమె అభినందించారు. వ్యాపారవేత్తలు, పరిశోధకులు, ఐటీ నిపుణులు, రచయితలు, కళాకారులు, పరిపాలనాధికారులు వంటి అనేక రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న మహిళలు ఈ సమావేశంలో పాల్గొనడం ప్రేరణనిచ్చే విషయమని అన్నారు. ఇలాంటి వేదికలు మహిళల నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు.

## ఇరాన్‌పై 10వేల ఏఐ డ్రోన్స్‌తో

# అమెరికా ఎటాక్



**ఇరాన్ :** పశ్చిమాసియాలో యుద్ధం భీకరంగా కొనసాగుతోంది. రెండు వారాలు అవుతున్న పరస్పర దాడులతో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. అమెరికా కూడా హర్మూజ్ జలసంధితో పాటు ఇతర స్థావరాలకు అదనపు బలగాలను రంగంలోకి దించింది. జపాన్ స్థావరం నుంచి మూడు దాడి నౌకలు, 2,500 మంది మెరైన్ కమాండోలను తరలించాలని ఆదేశించింది. సుప్రీంలీడర్ మొజ్తాబా ఖమేనీ, ఇరాన్ కీలక అలీ లారిజానీ ఆచూకీ చెబితే రూ.93 కోట్ల రూపాయలను ఇస్తామని ప్రకటించింది

# బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

**హైదరాబాద్, మార్చి14:** గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఏర్పడిన సమస్యలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. అయితే కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో కొంత ఇబ్బంది ఉన్నట్లు వెల్లడించారు. ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పరిస్థితిని సమీక్షించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్(త్రా+) సరఫరాను పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం 811 ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.3 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉండగా, అందులో 11 లక్షలు ఉజ్వల పథకం, 28 లక్షలు దీపం పథకం కింద ఉన్నాయని వెల్లడించారు. అదనంగా 7.5 లక్షల కమర్షియల్ కనెక్షన్లు కూడా ఉన్నాయని వెల్లడించారు.ప్రతి నెల రాష్ట్రంలో 58 లక్షల నుంచి 60 లక్షల వరకు గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయని మంత్రి వివరించారు. ఇటీవల కొన్ని రోజులుగా ప్రజల్లో ఆందోళన కారణంగా బుకింగ్స్ రెట్టింపు అవుతున్నాయని తెలిపారు. అయినప్పటికీ గృహ వినియోగ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి సమస్య లేదని స్పష్టం చేశారు. ప్రతిరోజూ సుమారు 2.5 లక్షల గ్యాస్ సిలిండర్లు సరఫరా జరుగుతున్నాయని తెలిపారు. గత రెండు రోజులుగా కూడా ఎక్కువగా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసినట్లు మంత్రి చెప్పారు.అయితే కమర్షియల్ సిలిండర్ల విషయంలో కొంత కొరత ఉన్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో రోజుకు సుమారు 23 వేల



కమర్షియల్ సిలిండర్లు అవసరం ఉండగా ప్రస్తుతం 6,200 మాత్రమే సరఫరా చేయగలుగుతున్నామని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కమర్షియల్ సిలిండర్ల సరఫరా 20 శాతం పరిమితిలోనే జరుగుతోందని చెప్పారు. గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సివిల్ సప్లయ్ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్యాస్ సరఫరా సంబంధిత ఫిర్యాదుల కోసం 180042500333 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా సమస్యను త్వరగా పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే లేఖ రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరా వ్యవస్థను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.

## టాంజానియాకు టెక్నాలజీ సహకారం..

# ముందుకొచ్చిన తెలంగాణ




**హైదరాబాద్, మార్చి 14:** టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సర్కార్(గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిజిటల్ ఎకానమీగా మారాలన్న టాంజానియా లక్ష్యానికి సాంకేతిక సహకారం అందించడానికి తెలంగాణ ముందుకు వచ్చింది. టాంజానియా ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఐటీ, టూరిజం, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు. డిజిటల్ గవర్నెన్స్, స్టార్టప్ ఇన్నోవేషన్ ఎకోసిస్టం అభివృద్ధిపై సహకారం పెంచాలని ఇరు పక్షాలు అంగీకరించాయి.టాంజానియాలో ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్ ఏర్పాటు చేసే అవకాశాలపై అధ్యయనం చేయనున్నారు. తెలంగాణ 'మీ సేవ' మోడల్ ద్వారా పౌర సేవల డెలివరీ విధానంపై మార్గదర్శకత్వం అందించాలని సమావేశంలో నిర్ణయించారు. 'వీ హబ్' (ఔజు ఎబఎ) ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం కల్పించే అంశంపై చర్చించారు. స్కిల్లింగ్, రీ-స్కిల్లింగ్, అప్ - స్కిల్లింగ్ రంగాల్లో కూడా సహకారం అందించాలని సమావేశంలో నిర్ణయంచారు. 'త్వరలో తెలంగాణతో ఎంవోయూ కుదుర్చుకుంటాం. ఈ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సాంకేతిక, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది' అని టాంజానియా మంత్రి ప్రకటించారు.


# మాట ఇచ్చాం పనులు చేస్తాం



**అమరావతి:** ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పాడేరు నియోజకవర్గం, నందిగరువు గ్రామంలో శనివారం నిర్వహించిన 'గిరిజనులతో మాటామంతి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జనసేన పార్టీ(ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'డోలి మోత'లతో ఇబ్బందులు పడుతున్న మారుమూల గ్రామం నుంచి మర్పు మొదలు కావాలని, అందుకే ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 'సమస్యలు ఏవైనా రాత్రికి రాత్రే పరిష్కారం కావు, కానీ పరిష్కరించాలనే సంకల్పం మాకుంది. ప్రధానమంత్రి నిధులతోనే ఈ ప్రాంతంలో రోడ్ల నిర్మాణం సాధ్యమైంది. గత ప్రభుత్వంలో ఈ నిధులు ఏమయ్యాయో మీరు నాయకులను నిలదీయాలి. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికే 460 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాం, పార్టీలతో సంబంధం లేకుండా నిధులు కేటాయిస్తున్నాం. నాయకులకు ఈ ప్రాంతాలకు రావాలంటేనే భయం, కానీ నేను ప్రజల కోసం పనిచేసే వ్యక్తిని కాబట్టి ఎవరికీ భయపడను. మీ సమస్యలు తెలుసుకోవడానికి ముందుకు వచ్చానని' ఆయన అన్నారు.నందిగరువు గ్రామస్తుల విన్నపం మేరకు కొత్త పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, 1.6 కిలోమీటర్ల మేర నూతన రోడ్డు నిర్మాణంతో పాటు గ్రామంలో మ్యాజిక్ డ్రైన్లు మంజూరు చేశారు. అలాగే, సుమారు 3 వేల గ్రామాలకు తాగు నీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధికి కీలకమైన జీవో నెంబర్ 3 పునరుద్ధరణపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

## యుద్ధం ఎఫెక్ట్‌పై భయాందోళనలు

# సృష్టిస్తున్న కాంగ్రెస్



**సిల్చార్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అస్సాంలోని సిల్చార్‌లో శనివారంనాడు పర్యటించారు. రూ.23,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.22,864 కోట్లతో సిల్చార్-మేఘాలయలోని షిల్లాంగ్ మధ్య నిర్మించనున్న యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. అయితే ఇందుకు భిన్నంగా ఏమాత్రం బాధ్యతలేని విపక్షంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని ఆరోపించారు. అస్సాం ప్రజలను హింస, ఉగ్రవాదం వైపు కాంగ్రెస్ తప్పుదారి పట్టించిందని, అయితే రాష్ట్రంలో సమృద్ధిగా అవకాశాలు ఉన్నాయని అన్నార ంప్రపంచ వ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి. దేశ ప్రజలపై ఆ ప్రభావం తగ్గించడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. వారి రక్షణ, శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని ఆశిస్తాం. అయితే దేశ ప్రయోజనాల పరిరక్షణలో కాంగ్రెస్ మరోసారి విఫలమైంది. దేశంలో భయాందోళనలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది. మోదీని దూషించడమే పనిగా పెట్టుకుంది. అంతర్జాతీయంగా భారత్ శీఘ్ర అభివృద్ధిని సాధించడం కొన్ని శక్తులకు ఇష్టంలేదు. అలాంటి శక్తుల చేతిలో కాంగ్రెస్ కీలుబొమ్మగా మారింది' అని మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.విజన్ లేని కాంగ్రెస్కాంగ్రెస్ పార్టీకి అస్సాం గురించి కానీ, దేశం గురించి కానీ ఎలాంటి విజన్ లేదని మోదీ తప్పుపట్టారు. మోదీని దూషించడం, అబద్ధాలు, వదంతుల ప్రచారంతో ప్రజలను తప్పుదారి పట్టించడమే ఆ పార్టీకి తెలుసునని అన్నారు. బీజేపీ ప్రభుత్వం యువతకు అనేక అవకాశాలు కల్పించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆలోచనలు ఎక్కడ ఆగిపోతాయో, అక్కడి నుంచే తమ పని ప్రారంభమవుతుందని, అభివృద్ధిలో వెనుకబడిన వారికి ప్రాధాన్యత ఇవ్వడమే బీజేపీ ప్రధాన మంత్రమని చెప్పారు.

# కొండగట్టును అభివృద్ధి చేస్తాం



**కరీంనగర్, మార్చి 14 :** కొండగట్టును అభివృద్ధి చేసే బాధ్యత తాము తీసుకుంటామని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. తన కొండగట్టు పాదయాత్ర రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. 'అంజన్న ఆశీర్వాద' పేరుతో (శనివారం) మహా పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. కరీంనగర్ మహాశక్తి అమ్మవారి దేవాలయం నుంచి కొండగట్టు అంజన్న ఆలయం వరకు ఈ పాదయాత్ర కొనసాగుతోంది.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ ప్రజాప్రతినిధులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. 40 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగుతోంది. ఇవాళ సాయంత్రం కొండగట్టుకు ఈ పాదయాత్ర చేరుకోనుంది. బీజేపీ శ్రేణులు ఈ పాదయాత్రకు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పది వేలమంది పాల్గొనేలా ప్లాన్ చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. కొండగట్టు అంజన్న ఆశీర్వాదం, ప్రజల ఆశీర్వాదంతో కరీంనగర్ కార్పొరేషన్‌లో విజయం సాధించామని పేర్కొన్నారు.బీఆర్ఎస్, కాంగ్రెస్ కొండగట్టు అభివృద్ధిని పట్టించుకోలేదు..మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు ఈ పాదయాత్ర చేస్తున్నామని బండి సంజయ్ వివరించారు. పదోతరగతి పరీక్షలు ఉన్నందున విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ పాదయాత్ర కొనసాగుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నది ఎన్డీయే భాగస్వామ్య ప్రభుత్వమని చెప్పుకొచ్చారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తమ ఎన్డీయే కూటమి మిత్రుడేనని తెలిపారు. కొండగట్టు అభివృద్ధికి టీటీడీ నిధులను పవన్ కల్యాణ్ కేటాయించారని ప్రస్తావించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కొండగట్టు అభివృద్ధిని పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ప్రసాదం స్కీమ్ కింద కొండగట్టు, వేములవాడ, ఇల్లందకుంట ఆలయాలను అభివృద్ధి చేస్తామని కేసీఆర్ హయాంలో చెప్పారని.. కానీ చర్యలు మాత్రం చేపట్టలేదని ఆగ్రహించారు.ఎంఐఎంను తాము భూస్థాపితం చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. 'సర్వేజన సుఖీనోభవంతు మా నినాదం' అని చెప్పుకొచ్చారు. తుంగతుర్తి ఎమ్మెల్యే బ్రాహ్మణుల మీద మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.

# సందర్శకులను ఆకట్టుకున్న గాంధీ శిల్ప బజార్





**శేర్లింగంపల్లి మన మహతి న్యూస్ మార్చి 14:** శిల్పారామం మాదాపూర్ లో డెవలప్మెంట్ కమీషనర్ హ్యాండీక్రాఫ్ట్స్ , మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్ గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియు ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ వారి సంయుక్త నిర్వహణ లో "గాంధీ శిల్ప బజార్ " హస్తకళా ఉత్పత్తుల ఎక్సహిబిషన్ సందర్శకులను ఆకట్టుకుంటుంది. బాతిక్ పెయింటింగ్, కలంకారీ పెయింటింగ్, మధుబని పెయింటింగ్, టెర్రకోట జ్యువలరీ, వెదురు బుట్టలు, మరిఎన్నో హస్తకళా ఉత్పత్తులు ఆకట్టుకుంటున్నవి. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కుమారి ఇంద్రాణి మరియు ఉదయ్ కృష్ణ తమ కూచిపూడి నృత్య ప్రదర్శనలో నటేశ కౌతం, కామాక్షి స్తుతి, కొలువైతివారంగా సాయి మరియు మరకతమణిమయ అంశాలను ప్రదర్శించి మెప్పించారు. భరతనాట్య ప్రదర్శనలో రమ్య ప్రదీప్, డాక్టర్ ఆనంద్ మీనన్, శారణ్య . లు తమ భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, అర్ధనారీశ్వర అష్టకం, ఆంజనేయ కీర్తనం, అన్నమయ్య కృతి, దేవి స్తుతి మరియు అభంగ్ అంశాలను ప్రదర్శించి మెప్పించారు. ప్రముఖ నాట్య గురువులు చైతన్య కుసుమ ప్రియ ముఖ్య అతిధిగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

# ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్



**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:** పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 38వ డివిజన్‌కు చెందిన టీచర్స్ కాలనీ నివాసి షేక్ మౌలానా అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ షేక్ మౌలానా నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి సతీమణి కి కుమారుడుపాషా కి మరియు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి,అంత్యక్రియల నిమిత్తం ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారువారి ఆత్మకు శాంతి చేకూరాలని కార్పొరేటర్ బత్తుల మధుచంద్ ప్రార్థించారు.

# ఘనంగా జనసేన13.వ ఆవిర్భావ వేడుకలు.

**- జనసేన పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్.**



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** కొడంగల్ నియోజకవర్గంలో మద్దూరు మండల కేంద్రం లో జనసేనపార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఉమ్మడి మద్దూరు మండలం జనసైనికులు అరుణ్ కుమార్ గౌడ్ అశోక్ కుమార్ వెంకటేష్ అంజనేయులు ఆధ్వర్యం లో పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు అంబరానీ అంటాయి బాణసంచా తో పండగల జరిగాయి ఈ కార్యక్రమానికి మక్తల్ నియోజకవర్గ ఇంచార్జ్ రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ ముఖ్య అతిథి గా హాజరు అయ్యారు ఆయన జనసేన ఉమ్మడి మద్దూరు మండల పార్టీ శ్రేణులకు జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారుఈ రోజు మద్దూరు మండలం లో జనసేన పార్టీ జెండా ఎగిరిందంటే ఇక్కడ ఉన్న జనసైనికుల కష్టం ఎంతైనా ఉంది మీరందరూ మన అధినేత పవన్ కళ్యాణ్ అడుగు జాడల్లో నడిచి పార్టీ బలోపేతం కోసం పని చేసి రానున్న రోజుల్లో తెలంగాణ లో జనసేన పార్టీ ఎగరవేయడానికి మన వంతుగా మనం పార్టీ కోసం పని చేయాలని ఇక్కడ ఉన్న ప్రతి ఒక్క జనసైనికుడిని కోరుతున్నాను అని ఆయన అన్నారు మన అధినేత పవన్ కళ్యాణ్ అన్ని తానై పార్టీ ని పుష్కరకాలం పాటు ఎన్ని కష్టాలొచ్చినా వ్యక్తి గతంగా ఎన్ని విమర్శలు వచ్చిన ఒక్కడై నిలబడి మనల్ని తలెత్తుకొని గర్వించేలా ఆయన ఆంధ్రప్రదేశ్ లో 23 సీట్లకు 23 సీట్లు గెలుచుకొని దేశంలోనే ప్రతి ఒక్కరూ మన వైపు చూసేలా చేశారు అలాంటి గొప్ప వ్యక్తి స్థాపించిన జనసేన పార్టీ కండువా వేసుకోవాలంటే ఎంతో అదృష్టం ఉండాలి కావున జనసేన నాయకుల్లారా యువకులారా రండి కదలండి కదం తొక్కండి ప్రజా సమస్యలపైన పోరాడి జనసేన పార్టీ జెండా ఎగరవేద్దం అని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో ఉమ్మడి మద్దూరు మండల యువకులు స్వచందంగా పార్టీ లో చేరడం జరిగింది వారిని రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ వారికి జనసేన పార్టీ కండువా కప్పి పార్టీ లో కి ఆహ్వానించారు

# చలవాది ప్రకాష్ మిత్ర బృందం చే కుట్టు మిషన్ మరియు నగదు ఆర్థిక సహాయం




**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:** తల్లాడకు చెందిన మీనా అనే నిరుపేదరాలకు కుట్టుమిషన్ మరియు నగదు సహాయం చేయడం జరిగిందని మీనా భర్త వికలాంగుడు,కొడుకు యాక్సిడెంట్ అయి మెదడులో బ్లడ్ క్లాట్ అయి చాలా ఇబ్బందికరమైన పరిస్థితులలో ఉన్నారని ఆమె పనికి బయటికి వెళితే అబ్బాయిని చూడటానికి ఎవరూ లేక జీవనం కూడా గడవక భయంకరమైన పేదరికం అనుభవిస్తున్నారు అనే విషయంలో నా సహాయం కోరి రాగా పాల్వంచ వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ రాజ్యలక్ష్మి దంపతులు మరియు మండల ఆర్యవైశ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆరెంజ్ మెడికల్ గూడెపు శ్రీనివాస్ స్వాతి దంపతులు కలసి కుట్టు మిషన్ మరియు రెండు వేల రూపాయలు నగదు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవ సాటివారిని మనకు ఉన్న దానిలో ఆదుకోవడం మన ధర్మం భగవంతుడు కూడా అదే చెప్తున్నారు అని తెలియజేశారు. నా దగ్గరికి వచ్చిన వారికి ముందుగా వారికి ఇబ్బంది లేకుండా తక్షణ సహాయం కింద ఎంతో కొంత సాయం చేసి పంపిస్తాను. నా చేతనైనంత వరకు ఇలాంటి కార్యక్రమాలు నేను నా మిత్రబృందం చేస్తూనే ఉంటామని తెలియజేసారు.

# పెన్షనర్స్ కు రావలసిన పెండింగ్లో ఉన్న బెనిఫిట్స్ ని ప్రభుత్వం వెంటనే నగదు రూపంలో అందించాలి.



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.** మక్తల్ పెన్షనర్స్ సంగం ఆధ్వర్యంలో రెండవ శనివారం ఈ నెల 14న మక్తల్ అక్షర ఉన్నత పాఠశాల లో అధ్యక్షుడు బి.గోపాలం అధ్యక్షతన జరిగిన సమావేశంలో 45 మంది సభ్యులు పాల్గొని, తమ సమస్యలను వివరించుగా, వాటిని పరిష్కరిస్తామని అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం ,బి. భాస్కర్ తెలిపారు. వారు మాట్లాడుతూ పెన్షనర్స్ కు రావలసిన పెండింగ్లో ఉన్న బెనిఫిట్స్ను వెంటనే నగదు రూపంలోఅందించాలని, గత సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 46 మంది పెన్షనర్స్ వారికి రావలసిన బెనిఫిట్స్ అందక, మరణించారని ఆవేదన వ్యక్తపరుస్తూ, వారి ఆత్మ శాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించి, ప్రభుత్వము వెంటనే పెన్షనర్స్ కు రావలసిన ఐదు డిఏలు, కొత్త పిఆర్సి, 42 శాతం పిట్మెంటును వెంటనే చెల్లించాలని,ఉచిత ఆరోగ్య సేవలను విధి విధానాలతో అందించాలని, పెన్షనర్స్ను ఇబ్బంది పెట్టడం మాను కోవాలని, వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పెన్షనర్స్ అందరూ ఈనెల చివరి వరకు తమ లైఫ్ సర్టిఫికెట్స్ మక్తల్ ఎస్టి టి ఓలో అందించాలని వారు తెలిపారు. పెన్షనర్స్ అందరికీ వారి లైఫ్ పర్సనల్ డీటెయిల్స్ బుక్ లెట్ కాపిని అధ్యక్ష కార్యదర్శులు అందించారు. పెన్షనర్స్ అందరూ లైఫ్ సర్టిఫికెట్ అందించాలని, ఐటీ ఫార్మ్స్ సబ్మిట్ చేయాలని వారు తెలిపారు . అధ్యక్షుడు బి. గోపాల్ సార్ 70వ జన్మదిన సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు బి. సజ్జన, కోశాధికారి సిద్ధి లింగయ్య, సూర్య ప్రకాష్, సుజాత, కిష్టయ్య గౌడ్, విద్యావతి, నర్సమ్మ ,సయ్యద్ మూలాన, నారాయణరెడ్డి ,రాములు, తులసప్ప, తిప్పారెడ్డి, సురేందర్, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, వెంకటన్న, నర్సయ్య వాస్తు కృష్ణయ్య ఉంటే,జనార్ధన్, సిద్ది రాములు,45 మంది సభ్యులు పాల్గొన్నారు.

# నూతన వధువరులని ఆశీర్వధించిన భూక్యా సురేష్ నాయక్





**ది. 14-03-2026 శనివారం. ఖమ్మం జిల్లా** ఏదులాపురం మున్సిపాలిటీ 29 వ వార్డు కి చెందిన నల్లు వినోద్ కుమార్ రెడ్డి మధురవాహిణి ల వివాహ వేడుక మారెమ్మ తల్లి గుడి దగ్గర లో =ఖ ఫంక్షన్ హాల్ నందు జరగగా వెళ్లి నూతన వధువరులని నిండు నూరేళ్లు అష్టైశ్వర్య ఆయురారోగ్యాలతో కలిసి ఉండాలని ఆశీర్వధించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమం లో వారితో పాటు ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం శేషిరెడ్డి, శ్రీనివాస్ యాదవ్, భద్రా చారీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని మంత్రి వాకిటి శ్రీహరికి ఆహ్వానం



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రిని కలిసి ఆహ్వానించిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో, అర్చకుల బృందంమంత్రి దంపతులను మంత్రోచ్చారణలతో ఆశీర్వదించిన ఆలయ అర్చకులుబ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని ఆహ్వానపత్రికను మంత్రి వాకిటి శ్రీహరికి అందజేసిన ఆలయ ఈవోరాబోయే మార్చి 27న జరిగే శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో నిర్వహించనున్న శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి.ని భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో,ఆలయ అర్చకుల బృందం ఆహ్వానించింది. హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రోచ్చారణలతో మంత్రి వాకిటి శ్రీహరి దంపతులను ఆశీర్వదించారు.

# నూతన గృహప్రవేశం జరుపుకుంటున్న భూక్య మౌనిక మురళి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, లావుడియా పల్లవి రాజు నాయక్,






**హనుమకొండ జిల్లా మార్చ్ 13 న్యూస్** హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం విలేజ్ లో నూతన గృహప్రవేశం జరుపుకుంటున్న భూక్య మౌనిక మురళి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ లావుడియా అనుష రవి నాయక్,లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, లావుడియా వనిత గోవర్ధన్, విజయ హేమ నాయక్, సుజాత గులాబ్ సింగ్, భారతీ ధర్మ సింగ్, పోరిక వనిత రవినాథ్, లక్ష్మీ బాయి, ధరణి, ధన్ రాజ్ నాథ్, బద్రి లచ్చిరాం, కవిత రఘు, రాణి సంతోష్, మానస రవి, కళ్యాణ్, జీవన శ్రీ , హాసిని రాథోడ్, చైతన్య రాథోడ్, అర్జున్ రాథోడ్, శ్రీనివాస్ నాయక్, బాలా నాయక్, రజిత కిరణ్, భవానీ కిషోర్, మాన్సింగ్ నాయక్, మంజుల రాజు నాయక్, మాలతి రవి నాయక్, సరిత విక్రం సింగ్, విమల తేజ, రాధిక బాలు, విజయ, నవీన్, రాహుల్, నాగార్జున,సమ్మే నాయక్, రజిత భాస్కర్ నాయక్, గద్దర్, విజయ్, అనిల్, ప్రకాష్, నారాయణ సింగ్, భూక్య సునీత మోహన్, బిల్డర్ రాజు నాయక్, బిక్షపతి, బోడ బాలమణి రాజేందర్, లక్ష్మణ్, రమేష్, రజిత రవీందర్, ఝూన్సీ యాకుబ్, వసంత వెంకట్, మంగి కిషన్, అరుణ, హాలియా నాయక్, గీత కిరణ్, భారతి తేజ, రాజేశ్వరి, స్వర్ణ వినోద్, కమల బాలు, రజిని పవన్, దేవి, మమ్మీ,మొదలైన వారు పాల్గొని మౌనిక మురళి దంపతులను నూతన గృహప్రవేశం జరుపుకుంటున్న సందర్భంగా శు భాకాంక్షలు తెలపడం జరిగింది

# మాగనూర్ లో ఘనంగా. ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమం.



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం. మాగనూర్ లో ప్రజా.పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మాగనూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాగనూరు సర్పంచ్ దండు. జనార్ధనమ్మ మరియు మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ అప్రోచ్ మరియు హాస్పిటల్ సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది..

## లావణ్య విక్రమ్ నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ లావుడియా అనూష రవి నాయక్, లావుడియా పల్లవిరాజు నాయక్.



**హనుమకొండ జిల్లా మార్చి 14 న్యూస్**
హనుమకొండ గుండ్ల సింగారం సేవాలాల్ ప్రాంగణంలో సునావత్ బుజ్జమ్మ లక్ష్మణ్ కుమార్తె లావణ్య భూక్య సక్కుబాయి జేతారామ్ కుమారుడు విక్రమ్ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన కార్పొరేటర్ లావుడియా అనుష రవి నాయక్, లావుడియా పల్లవిరాజునాయక్,లావుడియా వనిత గోవర్ధన్, విజయ హేమ నాయక్, పోరిక వనిత రవి నాథ్ , సుజాత గులాబ్ సింగ్, మౌనిక మురళి, జయంతి జవహర్లాల్,ఈర్య నాయక్, మనసా రవి, కమల రమేష్, లక్ష్మణ్ నాయక్, హచ్చులాల్, అనిత రాజన్న, మంజీ నాయక్, శ్రీధర్, సరస్వతి, రాంజీ నాయక్,. రాణి సంతోష్, శ్రీను, హౌసింగ్, రఘు, సంతోష్, సునీత, అనిత, వనిత, సుజాత, నవీన్, శ్రీలత, రంగమ్మ కోటియా, బద్రి కిషన్, బోడ బాలమణి రాజేందర్, భూక్య సునీత మోహన్ నాయక్, నీలా శ్రీను, అరుణ నగేష్ రాజేందర్, వెన్నెల నరేష్, ప్రమోద్, విమల జట్ మాల్, పులి రాజు, , లోకేష్, అరుణ్, రాజు, తిరుపతి, కమల హరి సింగ్, చుక్కి శుక్లా నాయక్, ప్రతాప్, మంజీ, కిషన్, అజ్మీరా వెంకటేష్, తిరుపతి, బిల్డర్ రాధా రాజు నాయక్, పావని వెంకన్న, ఝాన్సీ యాకుబ్, రజిత రవీందర్, అరుణ రవీందర్, రాజేశ్వరి విజయ్, రాధిక బాలు, విమల తేజ, గీత కిరణ్, స్వర్ణ వినోద్, బద్రి లచ్చిరాం, రాణి సంతోష్, మంజీ నాయక్, శ్రీను, హౌసింగ్, మొదలైన ముఖ్య నాయకులు పాల్గొని లావణ్య విక్రమ్ నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది

## 7వ వార్డులో.పరిశుభ్రత పనులు జోరు.





**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.** మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 7 వ వార్డులో మున్సిపాలిటీ అభివృద్ధికై 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా శ్రీరామ్ నగర్ కాలనీ రెహమాన్ కాలనీ డ్రైనేజ్ క్లీనింగ్ పనులు మరియు చెత్త తొలగించుట పర్యవేక్షించిన మున్సిపల్ చైర్ పర్సన్ మానస హనుమంతు .స్థానిక 7వ వార్డు కౌన్సిలర్ కలాల్ శ్రీవిద్య నీల గౌడ్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. ఫయాజ్. మార్కెట్ డైరెక్టర్.. గిరి మహమ్మద్. హాజి బాబా. ఉప్పరి ఆంజనేయులు. పురుషోత్తం గౌడ్ యాసీన్. హైమద్. నవీద్ పాషా. గౌరీ గౌడ్ మరియు మున్సిపల్ అధికారులు.. బాలరాజ్ శానిటేషన్ ఆఫీసర్ చెన్నకేశవులు. మరియు మారెప్ప సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భద్రగిరి మార్ట్ పనులు 95% పూర్తి -- ఈఈ మధుకర్



**మన మహతి న్యూస్ భద్రాచలం** భద్రగిరి మార్ట్ నిర్మాణ మరియు మరమ్మత్తు పనులు 95 శాతం పూర్తయ్యాయని గిరిజన శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తాండ్ర మధుకర్ తెలిపారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆదేశాలను పాటిస్తూ యుద్ధ ప్రాతిపదికన ప్రతి రోజు పనుల వద్ద ఉండి నిర్మాణ, మరమ్మత్తు పనులు సమయానికి పూర్తి అయ్యేలా డీఈ హరీష్, ఏఈ శ్రీనివాస్ మరియు కాంట్రాక్టర్ ప్రవీణ్ సమన్వయం చేసారని తెలిపారు. కేవలం 20 రోజుల్లో పనులు పూర్తి చేయడం పట్ల మధుకర్ హర్షం వ్యక్తం చేశారు.

## మార్చి 25లోపు స్లాబ్ పనులు పూర్తి చేయాలి -- ఈఈ తాండ్ర మధుకర్



**మన మహతి న్యూస్ పినపాక** పినపాక మండలంలోని కిందిగుంపు నిర్మాణ పనులు మరియు ఎల్చిరెడ్డి పల్లి ఆశ్రమ పాఠశాలలో స్టాఫ్ క్వార్టర్ భవన నిర్మాణ పనులను గిరిజన శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తాండ్ర మధుకర్ పరిశీలించారు. మార్చి 25లోపు స్లాబ్ పనులు పూర్తి చేయాలని ఏ ఈ శ్రీనివాస్ మరియు కాంట్రాక్టర్లను ఆయన ఆదేశించారు.

# సునావత్ బుచ్చమ్మ లక్ష్మణ్ కుమార్తె లావణ్య హల్ది ఫంక్షన్ లో పాల్గొన్న కార్పొరేటర్ లావుడియా అనూష రవి నాయక్, లావుడియా పల్లవిరాజు నాయక్.





**హనుమకొండ జిల్లా మార్చి 13 న్యూస్**
హనుమకొండ గుండ లో పాల్గొన్న కార్పొరేటర్ లావుడియా అనుష రవి నాయక్, లావుడియా పల్లవిరాజునాయక్,లావుడియా వనిత గోవర్ధన్, విజయ హేమ నాయక్, పోరిక వనిత రఘునాథ్, సుజాత గులాబ్ సింగ్, కమల రమేష్, లక్ష్మణ్ నాయక్, హచ్చులాల్, అనిత రాజన్న, నవీన్, శ్రీలత, రంగమ్మ కోటియా, బద్రి కిషన్, బోడ బాలమణి రాజేందర్, భూక్య సునీత మోహన్ నాయక్, నీలా శ్రీను, అరుణ నగేష్ రాజేందర్, వెన్నెల నరేష్, ప్రమోద్, విమల జట్ మాల్, పులి రాజు, , లోకేష్, అరుణ్, రాజు, తిరుపతి, కమల హరి సింగ్, చుక్కి శుక్లా నాయక్, ప్రతాప్, మంజీ, కిషన్, అజ్మీరా



వెంకటేష్, తిరుపతి, బిల్డర్ రాధా రాజు నాయక్, పావని వెంకన్న, ఝాన్సీ యాకుబ్, రజిత రవీందర్, రుణ రవీందర్, రాజేశ్వరి విజయ్, మౌనిక మురళి, రాధిక బాలు, విమల తేజ, గీతా కిరణ్, స్వర్ణ వినోద్, బద్రి లచ్చిరాం, రాణి సంతోష్, మంజీ నాయక్, శ్రీను, హౌసింగ్, మొదలైన ముఖ్య నాయకులు పాల్గొని లావణ్య విక్రమ్ నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది

# శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్ సురేష్ రెడ్డి పిలుపు మేరకు పరీక్ష సామాగ్రి పంపిణీ,

**మన మహతి న్యూస్ సుజాత నగర్**
టీం యన్ ఎస్ ఆర్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్ల పంపిణీ చేశారు .పాల్వంచ మండల పరిధిలోటీం యన్ యస్ ర్ ఆధ్వర్యంలో ఉన్నా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తగూడెం. పాల్వంచ, సుజాత నగర్ మండలాల పరిధిలో ఉన్నా పాఠశాల పిల్లలకు ఉచిత పరీక్ష సామాగ్రి అందించారు, ఈ కార్యక్రమం లో డాక్టర్ తుమ్మల అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్ ఉఫౌండర్ యన్ సురేష్ రెడ్డీ మీకు ఎల్లపుడు అండగా ఉంటారని, మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు చేరాలని కోరారు, అనంతరం రమేష్ రాథోడ్ మాట్లాడుతూ టీం యన్ఎస్ఆర్ ద్వారా కొత్తగూడెం నియోజకవర్గంలో పలు ప్రభుత్వ ఉన్నత



పాఠశాలలకు ఈ కార్యక్రమం ద్వారా పిల్లలకు పరీక్ష సామాగ్రి వితరణ చేయటం గొప్పవిషయం అనీ కొనియాడారు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొల్లెరిగూడెం,పెనగడప. సింగభూపాలెం, కొమ్ముగూడెం, పాండురంగాపురం,సర్వారాం ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులకు పరీక్ష సామాగ్రి సురేష్ రెడ్డీ పిలుపు మేరకు అందించినట్లు క్వాలిటీ కిరణ్, యస్కె పాషా పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పాతూరి జీవన్ రెడ్డి, టేకులపల్లి సంతోష్ రెడ్డి, బానోత్ వీరు నాయక్, కేశవ్ గుగులోత్ ,గుగులోత్ భద్రు,గిరిజన ఆశ్రమ పాఠశాల సర్వారాం ప్రధానోపాధ్యాయురాలు సునీత, నాగు, సైదులు, తారసింగ్, మాలోత్ శారద, భూక్యా రమేష్ బాబు ,వీరభద్రమ్మ, అప్పారావుతదితరులు పాల్గొన్నారు

# వినియోగదారుడే రాజు : వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ సౌత్ ఇండియా జాయింట్ సెక్రటరీ పూదరి శ్యామ్ కుమార్

**64వ ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం శుభాకాంక్షలు**
**మన మహతి న్యూస్ కొత్తగూడెం**
మార్చి 15న జరుపుకునే 64వ ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా వినియోగదారులందరికీ వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ సౌత్ ఇండియా జాయింట్ సెక్రటరీ పూదరి శ్యామ్ కుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండటం ఎంతో ముఖ్యమని తెలిపారు. మార్కెట్లో వస్తువులు, సేవలు కొనుగోలు చేసే ప్రతి వ్యక్తి ఒక వినియోగదారుడేనని, వారికి నాణ్యమైన వస్తువులు పొందే హక్కుతో పాటు సరైన ధర, సరైన సమాచారం తెలుసుకునే హక్కు కూడా ఉందని అన్నారు. వినియోగదారుల హక్కులను రక్షించేందుకు ప్రభుత్వం అనేక చట్టాలు, నిబంధనలు అమలు చేస్తోందని, అయినప్పటికీ వినియోగదారులు మోసపోకుండా ఉండాలంటే అవగాహన పెంపొందించుకోవడం అవసరమని సూచించారు. ఎవరైనా మోసపోయామని భావించినప్పుడు వినియోగదారుల ఫోరమ్‌ను ఆశ్రయించి న్యాయం పొందవచ్చని పేర్కొన్నారు. అలాగే



వినియోగదారులు కొన్ని ముఖ్యమైన విషయాలను ఎప్పుడూ గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. వస్తువులు కొనుగోలు చేసే సమయంలో బిల్లు తప్పనిసరిగా తీసుకోవడం, ఉత్పత్తులపై తయారీ తేదీ, గడువు తేదీ (ఎక్స్పైరీ డేట్), ఎం.ఆర్.పి వంటి వివరాలను పరిశీలించడం అవసరమని అన్నారు. నకిలీ ఉత్పత్తులు, తక్కువ నాణ్యత కలిగిన వస్తువులపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

ఆన్‌లైన్ కొనుగోళ్ల సమయంలో కూడా విశ్వసనీయమైన వెబ్‌సైట్లు లేదా యాప్‌లను మాత్రమే ఉపయోగించాలని, తెలియని లింకులు లేదా ఆకర్షణీయమైన ఆఫర్లకు మోసపోవద్దని తెలిపారు. ఎవరైనా మోసం జరిగినట్లయితే వెంటనే సంబంధిత అధికారులకు లేదా వినియోగదారుల హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.ప్రతి వినియోగదారుడు తన హక్కులను తెలుసుకుని బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే సమాజంలో న్యాయం, పారదర్శకత పెరుగుతాయని పూదరి శామ్ తెలిపారు. ఈ నేపథ్యంలో మార్చి 15 ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ వినియోగదారుల హక్కులను గౌరవిస్తూ, వాటి పరిరక్షణకు కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

# కోమటి జయరాం ఆత్మీయ సత్కారంలో పాల్గొన్న గడ్డి కృష్ణా రెడ్డి వనపర్ల డేవిడ్

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ విజయవాడ న్యూస్,మార్చి.15**
ప్రవాస భారతీయులు కోమటి జయరాం ఆత్మీయ సత్కారంలో గడ్డి కృష్ణా రెడ్డి పాల్గొన్నారు. ఉత్తర అమెరికా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధి పదవిలో నియమితులైన కోమటి జయరాం ఆత్మీయ సత్కారం కార్యక్రమం మురళి రిసార్ట్స్,పోరంకి, విజయవాడలోశనివారం జరిగింది.
ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఆత్మీయ సత్కార కార్యక్రమంలో పాల్గొన్న గడ్డి కృష్ణా రెడ్డి,వనపర్ల డేవిడ్ రాజు,సాదం నరసింహారావు కోమటి జయరాం కి శుభాకాంక్షలు తెలిపారు.అమెరికాలో తెలుగుదేశం పతాకాన్ని సగౌరవంగా,సగర్వంగా ఎగురవేసి తెలుగుజాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయడానికి దశాబ్దాలుగా కృషి చేస్తున్న తెలుగు వెలుగుల మేటి కోమటి జయరామ్ అని పేర్కొన్నారు.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా ఉత్తర అమెరికాలో తెలుగు వారి సంక్షేమానికి మరింత పాటుపడగలరని ఆకాంక్షించారు.



## పిఓ రాహుల్ ఐఏఎస్ దూరదృష్టి సక్సెస్ -- పోటీ పరీక్షలకు గిరి బిడ్డలకు సై



**మన మహతి న్యూస్ భద్రాచలం**
సాధారణ పరీక్షలతో పాటు పోటీ పరీక్షలపై కూడా గిరిజన విద్యార్థులకు ముందుగానే అవగాహన కల్పించాలనే లక్ష్యంతో భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఐఏఎస్ ప్రతిభా ప్రోత్సాహక పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఆశ్రమ పాఠశాలలు, గిరిజన గురుకులాల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి ప్రతిభను వెలికి తీసే ప్రయత్నం చేస్తున్నారు.
ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 55 ఆశ్రమ పాఠశాలలు, 12 గిరిజన గురుకులాలకు చెందిన 335 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. భద్రాచలం, పాల్వంచ, అంకంపాలెం, బుజ్జిగూడెం, ఖమ్మం కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. 150 మార్కులకు ఆబ్జెక్టివ్ విధానంలో ఓఎంఆర్ షీట్ ద్వారా పరీక్ష నిర్వహించడం ద్వారా పోటీ పరీక్షల విధానాన్ని విద్యార్థులకు పరిచయం చేశారు.ప్రతిభా పరీక్షలతో పాటు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పిస్తున్నారు. గిరిజన విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూడా ఐటిడిఏ ద్వారా చర్యలు చేపడుతున్నారు. దీంతో గిరి బిడ్డలు ఉన్నత విద్య వైపు ముందుకు సాగేందుకు అవకాశాలు పెరుగుతున్నాయి.

## కోమటి జయరాం ఆత్మీయ సత్కారంలో పాల్గొన్న శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాదు




**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ విజయవాడ న్యూస్,మార్చి.15**
ప్రవాస భారతీయులు కోమటి జయరాం ఆత్మీయ సత్కారంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. ఉత్తర అమెరికా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధి పదవిలో నియమితులైన కోమటి జయరాం ఆత్మీయ సత్కారం కార్యక్రమం మురళి రిసార్ట్స్, పోరంకి,విజయవాడలోశనివారం జరిగింది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఆత్మీయ సత్కార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కోమటి జయరాం కి శుభాకాంక్షలు తెలిపారు.
అమెరికాలో తెలుగుదేశం పతాకాన్ని సగౌరవంగా,సగర్వంగా ఎగురవేసి తెలుగుజాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయడానికి దశాబ్దాలుగా కృషి చేస్తున్న తెలుగు వెలుగుల మేటి కోమటి జయరామ్ అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా ఉత్తర అమెరికాలో తెలుగు వారి సంక్షేమానికి మరింత పాటుపడగలరని ఆకాంక్షించారు.

## కోమటి జయరాం సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న వల్లభనేని గిరిబాబు(ఎన్ఆర్ఐ)



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ విజయవాడ న్యూస్,మార్చి.15**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన కోమటి జయరాం కి జరిగిన ఘన సన్మాన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లభనేని గిరిబాబు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ కోమటి జయరాం నార్త్ అమెరికాలో ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టను మరింతగా పెంచుతూ, అక్కడి తెలుగు సమాజంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే,ప్రవాసాంధ్రుల సమస్యలు పరిష్కరించడం, ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడం వంటి అంశాల్లో జయరాం సమర్థవంతంగా పనిచేస్తారని తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రవాసాంధ్రులు,సామాజిక ప్రముఖులు,తెలుగు సంఘాల ప్రతినిధులు పాల్గొని కోమటి జయరాం ని ఘనంగా సత్కరించారు.

## విస్సన్నపేట మండల విద్యాశాఖ అధికారి 1-కే.శంకర్రావు వీడియో సమావేశం



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ విస్సన్నపేట న్యూస్,మార్చి. 15**
విస్సన్నపేట మండల విద్యాశాక అధికారి -1 కె. శంకరరావు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సమావేశం లో అయన మాట్లాడుతు విస్సన్నపేట మండలం లోని వివిధ పాఠశాలల నుండి 10.వ తరగతి పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల వివరాలు తెలియచేసారుమొత్తం విస్సన్నపేట సెంటర్ లలో పరీక్షలు రాస్తున్న వారి సంఖ్య 1068.అని తెలియ చేశారుముఖ్యంగా రెడ్డి గూడెం మండలం,కూనపురాజు పర్వ లో ఉన్న 10.వ తరగతి విద్యార్థులు 39.మంది విస్సన్నపేట దగ్గర ఉండటం తో వారికీ సెంటర్ ఏర్పాటు చేయడ జరిగింది అని తెలియ చేసారు
ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యార్థులకు మంచినీటి సదుపాయం మరియు ఫ్యాన్ ల ఏర్పాట్లు అలాగే బల్లలు అవన్నీ సక్రమంగా ఉన్నవి అని తెలియ చేశారు.

## తిరువూరు పట్టణంలో ఘనముగా జనసేన పార్టీ 13.వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.15**
తిరువూరులో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
తిరువూరు పట్టణంలో10,11వ వార్డుల్లో జనసేన నేతలు లింగినేని సుధాకర్ (అడ్వకేట్) పసుపులేటి రవీంద్ర ఆధ్వర్యంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించారు.
పార్టీ జెండాను ఆవిష్కరించిన లింగినేని సుధాకర్ (అడ్వకేట్) పసుపులేటి రవీంద్ర రామిశెట్టి జగన్ నామా నాగరాజు మరియు జనసేన నేతలు.అనంతరం పట్టణంలో రాజుపేట నుండి బైపాస్ రోడ్డు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.పార్టీ కార్యాలయంలో జనసైనికులు రక్తదానం చేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రావూల రాజేంద్ర,కృష్ణా జిల్లా జనసేన పార్టీ కార్యకర్శి అజేయ్ కుమార్ వర్మ,జనసేన పార్టీ సోషల్ మీడియా జస్టిస్ కన్వీనర్ నంబూరి శ్రీనివాసరావు,జనసేన పార్టీ సీనియర్ నాయకులు పరసా పుల్లారావు,ఉయ్యూరు జయప్రకాష్,బత్తుల వెంకటేశ్వరరావు,పెరుమళ్ళ మనోజ్,తోట రామకృష్ణ,నెల్లూరి శ్రీనివాసరావు,జొన్నాడ రంగారావు,తోట నాగయ్య,జె.ప్రసాద్,రామిశెట్టి సతీష్, పలగాని సత్యనారాయణ, వీర మహిళలు,జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ.కొండూరు మండలం కోడూరు గ్రామంలో ఘనముగా జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలు



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ ఏ.కొండూరు న్యూస్,మార్చి. 15**
ఏ.కొండూరు మండలం కోడూరు గ్రామంలో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించిన జనసైనికులు.జనసేన పార్టీ జెండా ఆవిష్కరించిన గనిమిశెట్టి శ్రీనివాసరావు చేలుకాని నగేష్.కేకు కటింగ్ నిర్వహించి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు ఎలినేని చంద్రం ప్యాస్ చైర్మన్, ఎలినేని కృష్ణారావు,లింగినేని సుధాకర్ (అడ్వకేట్) పసుపులేటి రవీంద్ర,నామా నాగరాజు,రామిశెట్టి జగన్,మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పాల్వంచలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌కు ప్రముఖుల హాజరు



**మన మహతి న్యూస్ పాల్వంచ** పాల్వంచ పట్టణ పరిధిలోని జగ్గుతండా నవభారత్ ఏరియాలో నిర్వహిస్తున్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌కు బంజారా సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్, గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ రాథోడ్ హాజరయ్యారు.టోర్నమెంట్ నిర్వాహకులు లావుడియా గణేష్, బానోత్ ప్రతాప్, గుగులోత్ సేవ్య, యన్ పర్శి, గుగులోత్ బాలు, భూక్యా రమేష్ ఆహ్వానం మేరకు వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రమేష్ రాథోడ్ మాట్లాడుతూ, క్రీడలు మానసిక ప్రశాంతతను కలిగించడంతో పాటు ఒత్తిడిని తట్టుకునే శక్తిని పెంచుతాయని అన్నారు. యువత ఇలాంటి క్రీడల్లో పాల్గొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ యువసేన జిల్లా అధ్యక్షులు బానోత్ భరత్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ భద్రు నాయక్, ఎల్ హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ కేశవ్, లావుడియా హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## గణ నియంగా పెరుమాళ్ళపల్లి నిర్వీ 4వ సంవత్సరం పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన గ్రామస్థులు.




**ఖమ్మం జిల్లా 15 మార్చి మహతి న్యూస్ ప్రతినిధి ఎస్,సుధాకర్**
ఖమ్మం గణ నియంగా పెరుమాళ్ళపల్లి నిర్వీ 4వ సంవత్సరం పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన గ్రామస్థులు... పెరుమాళ్ళపల్లి నిర్వీ 4వ సంవత్సరా పుట్టినరోజు వేడుకలు మద్దివారిగూడెం గ్రామస్థులు గణ నియంగా మర్చి13న సాయంత్రం జరుపు కోవడం జరిగింది

## ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు



**మన మహతి న్యూస్ పాల్వంచ** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పదో తరగతి వార్షిక పరీక్షలు (2026) మొదటి రోజు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు జరిగిన ఈ పరీక్షలకు, విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ఉదయం 9.30 నుంచి 12.45 వరకు లాంగ్వేజ్ పరీక్ష జరిగింది. పరీక్షా కేంద్రాలలో అరగంట ముందే విద్యార్థులను అనుమతించారు. లోపలకు వెళ్లేటప్పుడు పకడ్బందీగా విద్యార్థులను పోలీసులు తనిఖీ చేసి లోపలికి పంపారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, వాచీలు, ఇతర వస్తువులను అనుమంతిచలేదు. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని వెల్లడించారు.

## గొందిగూడెం పాఠశాలలో అభివృద్ధి పనులకు భూమిపూజ... మినీ ఆర్వో ప్లాంట్ ప్రారంభం



**మన మహతి న్యూస్ పినపాక అశ్వాపురం మండలం** గొందిగూడెం బండ్ల సత్తయ్య గుంపు లో గిరిజన ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం అదనపు తరగతి గదులు,టాయిలెట్ నిర్మాణానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భూమిపూజ చేశారు.అనంతరం పాఠశాలలో మినీ ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ ప్లాంట్ ద్వారా విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యం కల్పించడంపై ఐటిడిఏ ఈఈ మధుకర్, ఏఈ ప్రసాద్‌లను ఎమ్మెల్యే అభినందించారు.

# ప్రశాంత వాతావరణంలో పదో తరగతి పరీక్షలు - కేంద్రాల వద్ద 144 సెక్షన్

హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 8 గంటలకే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. నేటి నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. హైదరాబాద్‌లోని నాంపల్లి, అబిడ్స్‌లో అరగంట ముందుగానే పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులను అనుమతించారు. ఎగ్జామ్ సెంటర్?లో అధికారులు మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.ఈ పరికరాలు అనుమతి లేదు : పదో తరగతి పరీక్షలు మొదటి రోజు కావడంతో విద్యార్థులు తమ తల్లిదండ్రులతో పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బోర్డుపై విద్యార్థులు తమ హాల్ టికెట్ నెంబర్?తో వారికి కేటాయించిన ఎగ్జామ్ హాల్ వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులను క్షుణ్నంగా తనిఖీ చేసి లోపలికి పంపించారు. కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, స్మార్ట్ వాచ్‌లను అనుమతించ లేదు. కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కొంతమంది విద్యార్థులు ఆలస్యంగా వచ్చినప్పటికీ, పరీక్ష ప్రారంభమైన తర్వాత ఐదు నిమిషాల్లోపు వచ్చిన వారికి అధికారులు అనుమతి ఇచ్చి పరీక్షకు హాజరయ్యేలా చేశారు.విద్యార్థుల కోసం ప్రత్యేక సౌకర్యాలు : పదో తరగతి పరీక్షల నేపథ్యంలో చీఫ్



సూపరింటెండెంట్?లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, అడిషనల్? డిపార్టమెంట్? ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లలతో పాటు సిట్టింగ్ స్క్వాడ్లు పరీక్ష కేంద్రాల్లో తనిఖీ చేయనున్నారు. విద్యార్థుల కోసం కేంద్రాల్లో నీరు, విద్యుత్? సౌకర్యాలను ఏర్పాటు చేశారు. పరీక్ష సమయంలో విద్యార్థులు అస్వస్థతకు గురైతే తక్షణమే చికిత్స అందించేందుకు ప్రతి కేంద్రం వద్ద వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. పోలీసుల బందో?బస్తు ఏర్పాటు చేసి బీఎన్ఎస్ఎస్ 163 చట్టాన్ని అమలు చేశారు. కేంద్రాల్లో మాస్ కాపీయింగ్ జరగకుండా స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించి, విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసుకునేలా అన్ని ఏర్పాటు చేశామని అధికారులు పేర్కొన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు : యాదాద్రి భువనగిరి జిల్లా గత ఏడాది రాష్ట్రంలో 7వ స్థానంలో ఉందని, ఈసారి మొదటి స్థానం వచ్చేలా లక్ష్యంగా పెట్టుకున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. పరీక్షల నిర్వహణకు 572 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు వెల్లడించారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని జిల్లా పోలీసు యంత్రాంగం తెలిపింది. అలాగే డీఈవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే 9281423623 నెంబర్ కి ఫోన్ చేయవచ్చని విద్యా శాఖ అధికారులు స్పష్టం చేశారు.రాత్రి తండ్రి మరణం - ఉదయం కుమారుడి పరీక్ష : ఓ విద్యార్థి తండ్రి మరణాన్ని దిగమింగుకొని పుట్టెడు దుఃఖంతో శనివారం ఉదయం పదో తరగతి పరీక్షకు హాజరయ్యాడు. ఈ విషాధ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లాలో చోటు చేసుకుంది. ఆ అబ్బాయి స్థానిక సెయింట్? ఆన్స్? ఇంగ్లీష్? మీడియంలో 10వ తరగతి చదువుతున్నారు. ఇవాళ ఉదయం వార్షిక పరీక్షలు రాయాల్సింది ఉండగా, శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో తన తండ్రి కూరెళ్ల ఎల్లయ్య గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన గుండాల మండలంలోని ఎంపీపీఎస్? వస్తకొండూరులో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాత్రి అకస్మాత్తుగా ఛాతీలో నొప్పి రావడంతో నల్గొండలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించగా, పరిస్థితి తీవ్రంగా ఉందని హైదరాబాద్‌కు తరలించాలని వైద్యులు సూచించారు. అనంతరం హైదరాబాద్?కు వెళ్లే మార్గంమధ్యలోనే ఆయన తుదిశ్వాస విడిచాడు.

# కేంద్రమంత్రి అన్నపూర్ణా దేవితో మంత్రి సీతక్క భేటీ



న్యూఢిల్లీ, మార్చి 14: కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవితో రాష్ట్ర మంత్రి సీతక్క(శనివారం) భేటీ అయ్యా రు. ఈ సమావేశంలో మహిళలు, బాలికల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. నిర్భయ నిధి కింద కేంద్ర ప్రభు త్వం మహిళలు, బాలికల కోసం సమ్మిళిత నగరాలు కార్యక్రమాన్ని చేపట్టింది. నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాలను ఎంపిక చేసింది. ఈ జాబితాలో తెలంగాణ నుంచి ములుగు జిల్లాను ఎంపిక చేయడంపై మంత్రి సీతక్క ఆనందం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.నిర్భయ నిధి కింద ములుగు జిల్లాకు రూ.10 కోట్లు విడుదల చేస్తున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లల సంరక్షణ కోసం గ్రామాల్లో క్రెష్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం క్రెష్ సెంటర్ వర్కర్లకు రూ.5,000 మాత్రమే వేతనం ఉండటంతో సిబ్బంది కొరత ఏర్పడుతోందని.. దీంతో వేతనాలు పెంచాలని కేంద్రమంత్రిని కోరినట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రతిపాదనపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని మంత్రి పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాల ఆర్థికాభివృద్ధికి క్రెష్ సెంటర్లు చాలా అవసరమని సీతక్క వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 1,000 క్రెష్ సెంటర్లు పనిచేస్తున్నాయని.. తక్కువ వేతనాల కారణంగా సిబ్బంది కొరత ఉందని తెలిపారు. త్వరలో రాష్ట్రంలో 15,000 అంగన్వాడీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 2,000 అంగన్వాడీ భవనాల నిర్మాణం చేపడుతున్నామని, అంగన్వాడీ మౌలిక వసతుల కోసం బడ్జెట్‌లో రూ.100 కోట్లు కేటాయించామని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పాలతో పాటు త్వరలో బ్రేక్‌ఫాస్ట్ కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రిటైర్డ్ అంగన్వాడీ టీచర్లకు రూ.2 లక్షల వరకు బెనిఫిట్లు అందిస్తున్నామని.. కేంద్రం నుంచి అంగన్వాడీ వేతనాల్లో పెంపు అవసరమని మంత్రి సీతక్క వెల్లడించారు.

# విద్యాశాఖ నిర్లక్ష్యం.. 80 మంది విద్యార్థులకు అదే స్కూల్‌లో ఎగ్జామ్ సెంటర్

హైదరాబాద్, మార్చి 14: పదో తరగతి పరీక్షల నిర్వహణలో విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం బయటపడింది. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి న్యూ ఎరా స్కూల్‌లో చదువుతున్న 80 మంది విద్యార్థులకు అదే స్కూల్‌ను పరీక్షా కేంద్రంగా కేటాయించడం వివాదంగా మారింది. సాధారణంగా విద్యార్థులు తమ స్కూల్ నుంచి వివిధ కేంద్రాల్లో పరీక్షలు రాయాల్సి ఉంటుంది. కానీ న్యూ ఎరా స్కూల్



విద్యార్థులకు మాత్రం అదే స్కూల్‌లో కేంద్రం ఏర్పాటు చేయడం అనేక అనుమానాలకు దారి తీస్తోంది.ఈ విషయాన్ని బయటికి రాకుండా డీఈవో రహస్యంగా ఉంచినట్లు ఆరోపణలు ఉన్నాయి. హాల్ టికెట్‌లను ఎవరికీ చూపించకూడదని విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఆదేశించినట్లు తెలుస్తోంది. మార్కులు పెంచుకోవడం కోసం విద్యాశాఖ అధికారులతో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు కుమ్మక్కయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాంకేతిక లోపం వల్లే ఇలా జరిగిందని డీఈవో చెప్పుకొచ్చారు. 'టెక్నికల్ ఇష్యూ కారణంగా అదే స్కూల్‌లో విద్యార్థులకు పరీక్షా కేంద్రంగా వచ్చింది' అని డీఈవో క్లారిటీ ఇచ్చారు. ఆ స్కూల్‌లో పనిచేసే స్టాఫ్‌ను పూర్తిగా మార్చినట్లు తెలిపారు. మరో స్కూల్‌లో పని చేసే సిబ్బందిని ఇన్విజిలేటర్లుగా నియమించినట్లు విద్యాశాఖ పేర్కొంది.

# ఆలయాలపైనా గ్యాస్ ప్రభావం : ప్రసాదాల్లో పరిమితులు అన్నదానాలు బంద్

సికింద్రాబాద్ : ఇరాన్ యుద్ధ ప్రభావం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ ఇబ్బందులు వంటింట్లోనే కాదు ఆలయాల్లోనూ ప్రభావం చూపుతున్నాయి. సిలిండర్ల సరఫరా ఆలస్యం అవుతుండటంతో గుడిలో లడ్డూ, వడ, పులిహోర, అన్నదానాలు సహా అన్ని ప్రసాదాల తయారీపై పరిమితులు విధించినట్లు అధికారులు వివరించారు. భక్తులకు ప్రసాదాలు తాత్కాలికంగా ఆపేసినా, నైవేద్యాలు మాత్రం యథావిధిగా కొనసాగిస్తున్నారు.గణేశ్ దేవాలయంలో దద్దోజనం మాత్రమే : సికింద్రాబాద్‌లోని గణేశ్ ఆలయానికి రోజూ 2,500 మంది భక్తులు వస్తుంటారు. ఇక్కడ రోజు 2 కూరలు, సాంబారుతో అన్నదానం చేస్తుంటారు. స్వామివారికి లడ్డూ, పోహ, వడ, పులిహోర నైవేద్యం సమర్పిస్తారు. వీటి కోసం రోజుకు 4 సిలిండర్లు అవసరం. కానీ గ్యాస్ కొరత వల్ల ప్రస్తుతం ఉదయం దద్దోజనం, మధ్యాహ్నం, రాత్రి మహారాజ నివేదన మాత్రమే చేస్తున్నట్టు ఆలయ అధికారులు తెలిపారు.ఆసుపత్రుల వద్ద అన్నదానాలు బంద్ : నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రుల పరిసరాల్లో నిత్యం వందల మందికి ఫ్రీగా అన్నం పెట్టే స్వచ్ఛంద సంస్థలకు ఇప్పుడు గ్యాస్? సిలిండర్ల కొరత వచ్చి పడింది. దీంతో సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నాయి.బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మ ఆలయంలో ప్రస్తుతం గ్యాస్ నిల్వలున్నాయని ఆలయ కమిటీ తెలిపింది. ఇక్కడ గతంలో నిత్యం అన్నదానం ఉండేది.




దీనికోసం ప్రత్యేక భవన నిర్మాణం చేపట్టగా, ఐదు నెలల క్రితమే నిలిపేశారు. ఇప్పుడు పులిహోర, లడ్డూ తయారు చేయడానికి రోజూ నాలుగు నుంచి ఐదు సిలిండర్ల వరకూ అవసరం పడతాయి. కదంబం పేరుతో భక్తులకు సాం రద్దీ పెద్దగా లేకపోవడంతో ఆ ప్రభావం లేదని ప్రసాదాల తయారీ, గ్యాస్‌నిల్వలు, సరఫరాపై ఏజెన్సీలను సంప్రదించినట్టు ఈవో సుధాకర్ పేర్కొన్నారు.ఉజ్జయినీ మహాకాళి ఆలయం సహా పలు ఆలయాల్లో రైస్ స్టీమర్లు అందుబాటులో ఉన్నాయి.తాడ్‌బండ్ ఆంజనేయస్వామి ఆలయంలో శని, మంగళవారాల్లో వేల మంది భక్తులు హాజరవుతుంటారు. ఇక్కడ ప్రసాదాల కోసం ప్రత్యామ్నాయంగా కట్టెలు ఉపయోగిస్తూ ప్రత్యేకంగా బట్టీ నిర్మించాలన్న ఆలోచన ఉందని ఆలయ ఈవో నరేంద్ర అన్నారు.

ధరల మోత - మెనూలో కోత : వాణిజ్య సిలిండర్ల కొరతతో ఆహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. నగరంలో గ్యాస్? డిమాండ్? ఎక్కువ ఉండటంతో వివిధ హోటళ్లు, రెస్టారెంట్లు, కర్రీ పాయింట్లలో ఆహార పదార్థాలకు 15 నుంచి 20 శాతం ధరలను పెంచుతున్నారు. టిఫిన సెంటర్లలో, మెస్‌లు, హాస్టళ్లలో మెనూలో కోత ఏర్పడింది. అన్నం, పప్పు, రసం వంటి పదార్థాలతో సాధారణ భోజనాన్ని మాత్రమే అందిస్తున్నాయి. చైనీస్ ఫుడ్ లాంటివి దాదాపు మూతపడ్డాయి.ఆ సిలిండర్లు దుర్వినియోగం చేస్తే కేసులు : గృహ అవసరాలకు వినియోగించాల్సిన సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నట్లు హైదరాబాద్ చీఫ్? రేషనింగ్? అధికారి రాజిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటివరకు 233 కేసులు నమోదు చేసి 381 గృహ ఎల్?పీజీ సిలిండర్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.చిన్న హోటళ్లు మూత : కేపీహెచ్‌బీ కాలనీ, కూకట్‌పల్లి, అడ్డగుట్ట, బాలానగర్? తదితర ప్రాంతాల్లో కొన్ని టీ స్టాల్స్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లను క్లోజ్‌చేశారు. మరోవైపు జేఎన్?టీయూలోని 5 మెస్‌లలో గురువారం పూర్తిగా కట్టెలపై వంటలు చేశారు. ఆ కళాశాల ప్రిన్సిపల్‌జి.వి నరసింహారెడ్డి గ్యాస్ కంపెనీ నిర్వాహకులకు లేఖ రాయడంతో శుక్రవారం కొన్ని సిలిండర్లు అందుబాటులో పెట్టడం వల్ల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# బార్ రైస్ పెడుతున్నారు.కీసరగుట్ట ఆలయంలో భక్తుల

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మార్చి నెలలోనే మే నెలను తలపించేలా ఎండలు ముదురుతుండటంతో జనం ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. అయితే, ఇలాంటి తరుణంలో వాతావరణ శాఖ ఒక చల్లని కబురు చెప్పింది. రాబోయే రెండు మూడు రోజుల్లో ఏపీ, తెలంగాణలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దీనివల్ల పెరుగుతున్న ఉష్ణోగ్రతల నుండి సామాన్యులకు కొంత ఉపశమనం లభించనుంది.వర్షాలకు కారణం ఇదే..ప్రస్తుతం వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల వల్ల ఉత్తరప్రదేశ్ నుండి ఛత్తీస్‌గఢ్ మీదుగా ఒడిశా వరకు ఒక ద్రోణి ఏర్పడింది. అలాగే మరఠ్వాడా నుండి కర్ణాటక వరకు మరో ద్రోణి విస్తరించి ఉంది. వీటి ప్రభావంతో గాలుల దిశ మారి, తెలుగు రాష్ట్రాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి.ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణం ఎలా ఉండబోతోంది?ఆంధ్రప్రదేశ్ మరియు యానాం పరిసర ప్రాంతాల్లో రాగల మూడు రోజుల పాటు వాతావరణం ఇలా ఉండనుంది: ఉత్తర కోస్తా: శనివారం పొడిగా ఉన్నప్పటికీ, ఆదివారం నుండి తేలికపాటి వర్షాలు మొదలవుతాయి. ముఖ్యంగా సోమవారం నాడు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. గంటకు 30 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీయవచ్చు. దక్షిణ కోస్తా ౘ రాయలసీమ: ఈ ప్రాంతాల్లో శని, ఆదివారాలు ఎండ తీవ్రత కొనసాగినా, సోమవారం నాడు వాతావరణం చల్లబడనుంది. ఒకటి రెండు చోట్ల ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది .తెలంగాణలో వానల పరిస్థితి..తెలంగాణలో కూడా ఎండల తీవ్రత తగ్గనుంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం నివేదిక ప్రకారం:



శనివారం: రాష్ట్రవ్యాప్తంగా ఎండలు ఎక్కువగా ఉండి, వాతావరణం పొడిగా ఉంటుంది. ఆదివారం: ఉత్తర మరియు పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో ఉరుములతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. సోమవారం: రాష్ట్రంలోని ఉత్తర, మధ్య జిల్లాల్లో వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండవచ్చు. ఈదురు గాలులతో కూడిన వానలు పడతాయని అంచనా వేస్తున్నారు..ఉష్ణోగ్రతలు తగ్గుతాయా?అవును, వర్షాల ప్రభావంతో రాబోయే 3 నుండి 5 రోజుల్లో ఎండ తీవ్రత క్రమంగా తగ్గుతుంది. ఏపీలో 2 నుండి 3 డిగ్రీలు, తెలంగాణలో 3 నుండి 4 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉంది. దీనివల్ల ప్రస్తుతానికి ఉన్న ఉక్కపోత నుండి ప్రజలకు రిలీఫ్ లభించనుంది. వాతావరణంలో వచ్చే ఈ మార్పుల పట్ల రైతులు, సామాన్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

# రాజు వెడ్స్ రాంబాయి సీన్ రిపీట్.. కక్షతో యువతికి హెచ్ఐవీ రక్తం ఎక్కించిన ఉన్మాది!

పోచారం : ప్రస్తుత సమాజంలో సినిమాలను మించిన క్రూరమైన ఘటనలు నిజ జీవితాల్లోనూ చోటు చేసుకుంటున్నాయి. సినిమాల్లోని విలన్ క్యారెక్టర్ల మాదిరిగే కొందరు మృగాల్లా ప్రవర్తిస్తున్నారు. తాజాగా.. హైదరాబాద్ శివారు పోచారంలో అమానుష ఘటన వెలుగుచూసింది. తనను పెళ్లి చేసుకోవడానికి నిరాకరించిందన్న కోపంతో ఓ యువకుడు.. సదరు యువతికి ఎయిడ్స్ రక్తాన్ని ఇంజెక్షన్ ద్వారా ఎక్కించాడు. ఆమె ఇంటికి వెళ్లి బలవంతంగా ఇంజక్షన్ ఇచ్చాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పోచారానికి చెందిన మనోహర్ అనే యువకుడికి ఇటీవల ఓ యువతితో పెళ్లి ఖాయమైంది. ఇప్పటికే షాపింగ్, పెళ్లి ఏర్పాట్లు పూర్తి చేశారు. మరికొన్ని రోజుల్లో పెళ్లి ముహూర్తం ఉండగా.. మనోహర్‌కు ఎయిడ్స్ ఉన్నట్లు ఇతర బంధువుల ద్వారా అమ్మాయి తరపు కుటుంబసభ్యులకు తెలిసింది. దీంతో సదరు యువతి, ఆమె కుటుంబ సభ్యులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ప్రాణాంతకమైన వ్యాధి ఉన్న వ్యక్తితో జీవితాన్ని పంచుకోని తన జీవితం నాశనం చేసుకోలేనంటూ యువతి పెళ్లిని నిరాకరించింది. ఈ మేరకు అమ్మాయి కుటుంబసభ్యులు అబ్బాయి తల్లి దండ్రులకు విషయం చెప్పారు.తనతో పెళ్లిని క్యాన్సిల్ చేసుకోవటాన్ని మనో హర్ జీర్ణించుకోలేకపోయాడు. బంధువులు, గ్రామంలో పరువు పోయిందని భావించాడు. తన పెళ్లి రద్దవ్వడానికి ఆ యువతే కారణమని భావించి ఆమెపై పగ పెంచుకున్నాడు. సినిమాల్లో మాదిరిగా ఈ నెల



11న యువతి ఇంటికి వెళ్లిన మనోహర్.. అమ్మాయితో గొడవకు దిగాడు. తనను పెళ్లి ఎందుకు చేసుకోవంటూ నిలదీస్తూ ఘర్షణకు దిగాడు. ఆ తర్వాత ముందే తెచ్చుకున్న సిరంజితో ఎయిడ్స్ ఉన్న రక్తాన్ని ఆమెకు బలవంతంగా ఎక్కించాడు. దీంతో ఒక్కసారిగా షాక్‌కు గురైన బాధితురాలు గట్టిగా కేకలు వేసింది. యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. బలవంతంగా ఎయిడ్స్ ఇంజెక్షన్ ఇచ్చిన నిందితుడు మనోహర్‌ను అరెస్టు చేశారు. ఇలా ఒక యువతి జీవితంతో ఆడుకున్న నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇది చాలా దారుణమైన విషయమని ఇప్పుడా అమ్మాయిని ఎవరు పెళ్లి చేసుకుంటారని ఫైరవుతున్నారు.

# ఫీజు పోరు దీక్షను విజయవంతం చేయాలి.

హనుమకొండ చౌరస్తా, మార్చి 14 : ఈ నెల 15న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద వేలాది మందితో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, బీసీ జేఏసీ ఛైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఫీజు పోరు దీక్షను విజయవంతం చేయాలని కేయూ విద్యార్థి జేఏసీ చైర్మన్, బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఆరేగంటి నాగరాజు గౌడ్ పిలుపునిచ్చారు.శనివారం కేయూ



మొదటి గేటు వద్ద ఫీజు పోరు దీక్ష కరపత్రాలను వారు ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యార్థి లోకమంతా కూడా చీమలదండు వలే దండుగట్టి ఫీజుపోరు దీక్షను విజయవంతం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 7500 కోట్ల రూపాయలను ఫీజు రీయింబర్స్?మెంట్, స్కాలర్‌షిప్‌లను మంజూరు చేయకపోవడం మూలంగా 22 మంది విద్యార్థులు తమ ఫీజులను తట్టుకోలేక ఉన్నద చదువులు చదువుకోలేక చదివిన కళాశాలలో మెమోలు టీసీలు తీసుకోలేక ప్రైవేటు రంగం పెడుతున్న ఇబ్బందులకి మానసికంగా కృంగిపోయి వారు చనిపోయారన్నారు.రాష్ట్రంలో ఉన్న అన్ని డిగ్రీ, ఇంటర్మీడియట్ కాలేజీల నుంచి విద్యార్థులు పెద్దఎత్తున తరలివచ్చి ఫీజు పోరు దీక్షను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి ఏజేఏసీ నాయకులు తాళ్ళపల్లి నరేష్‌గౌడ్ , రీసర్చ్? స్కాలర్స్ కందికొండ తిరుపతి, విష్ణు, శ్రీకాంత్, రమేష్, తిరుపతి, రాజు, నాగేష్ పాల్గొన్నారు.

# శిక్షణను సద్వినియోగం చేసుకుని యువత ఉపాధి అవకాశాలు పొందాలి




నల్లగొండ, మార్చి 14 : మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. వారిని కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాలను వర్తింపజేస్తుందని, ప్రభుత్వ ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుంటూ వారు ఆర్థిక అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని సెట్విన్ శిక్షణ కేంద్రంలో సర్టిఫెకెట్ల ప్రధాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.యువత ప్రతి ఒక్కరూ పని చేస్తూ ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. సెట్విన్ శిక్షణ కేంద్రంలో యువతకు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించి వారికి ఉపాధి మార్గాలను చూపించాలని, అప్పుడే సెట్విన్ ల లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఇప్పటికే నల్లగొండ జిల్లా కేంద్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం ఐటిఐ లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) కేంద్రాలు, న్యాక్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. సెట్విన్ లో ఎలాంటి సౌకర్యాలు కల్పించాలన్న వెంటనే ఏర్పాటు చేస్తానని, యువతీ యువకులు ఇలాంటి శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను పొందాలని మంత్రి పేర్కొన్నారు.

# కవ్వాల్ టైగర్ జోన్‌లో విషాదం.. చిరుత పులి మృతి.. ముగ్గురు వేటగాళ్ల అరెస్ట్



మంచిర్యాల, మార్చి14: వన్యప్రాణుల సంరక్షణకు నిలయమైన కవ్వాల్ టైగర్ రిజర్వ్‌పరిధిలో దారుణం చోటు చేసుకుంది. జిల్లాలోని తాళ్లపేట రేంజ అటవీ ప్రాంతంలో ఒక చిరుత పులి( అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఈ ఘటన అటవీ శాఖ వర్గాల్లో కలకలం రేపింది. గత కొన్ని రోజులుగా అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న చిరుత కనిపించకపోవడంతో అప్రమత్తమైన అటవీ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో తాళ్లపేట రేంజ్ పరిధిలో చిరుత కళేబరాన్ని గుర్తించారు. ఈ ఘటనపై అటవీశాఖ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇది వేటగాళ్ల పనిగా ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు.దర్యాప్తులో భాగంగా అటవీ శాఖ ప్రత్యేక బృందాలు, అనుమానితుల కదలికలపై నిఘా పెట్టారు. పక్కా సమాచారంలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి చిరుత గోర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వన్యప్రాణుల అవయవాల స్మగ్లింగ్ ముఠాతో వీరికి ఏవైనా లింకులు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. వన్యప్రాణి సంరక్షణ చట్టం (ఔఱశ్రీ‌ఎశ్రీఱటవ ్రాతీశీ‌వషఱశీఅ ాబష్, 1972) ప్రకారం షెడ్యూల్-1 జాబితాలో ఉన్న చిరుతను వేటాడం తీవ్రమైన నేరం. పట్టుబడిన నిందితులపై కఠినమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com